# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 105 ప్రకాశం, గురువారం 15- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# ఉపాధ్యాయుడు సస్పెండ్



క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా..... ప్రకాశం జిల్లా ఒంగోలులోని యాదవ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు డిఇఓ రేణుక తెలిపారు. ఈ మేరకు డీఈవో కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యాయుడు పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, గైర్హాజరైన విద్యార్థుల అటెండెన్స్ వేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు అందిన నివేదిక మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు....

## మద్యం మత్తులో మహిళకు బలవంతంగా తాళి కట్టి..

క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....మార్కాపురం జిల్లా కంభం పట్టణంలోని రామాలయం ప్రాంతానికి చెందిన వివాహితుడు అవ్వారి మురళి,విడాకులు తీసుకున్న ఓ మహిళకు మద్యం మత్తులో బలవంతంగా తాళి కట్టాడు. ఆమె ఇంట్లో పనిచేస్తుండగా ఈ ఘటన జరిగింది. మహిళ ప్రతిఘటించడంతో గాయపడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు మురళిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ కృష్ణారెడ్డి తెలిపారు.....

## కలం కౌంటర్ దినపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భోగి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం కలం కౌంటర్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలంకౌంటర్ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కలంకౌంటర్ దినపత్రిక యాజమాన్యానికి సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేనుకలం కౌంటర్ దినపత్రిక స్టేట్ కోఆర్డినేటర్ డా" చక్కా వెంకట కేశవరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఇన్చార్జి హరిబాబు, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి సుధీర్ కుమార్, కోట వెంకట నరసింహం, ఇస్కాల మధు, రవ్వా శ్రీనివాసులు, న్యాయవాది బుచ్చయ్య గుప్తా, చక్కా చంద్రశేఖర్ గుప్తా, చక్కా చైతన్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన... షేక్ షంషూర్ (పామూరు మండల టిడిపి సీనియర్ నాయకులు)



పామూరు, జనవరి 14, క్రైం కౌంటర్ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు , నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పామూరు మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ షంషూర్ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.



## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, ఎస్ఐ కు రాబడిన సమాచారం మేరకు, ఎస్ ఐ సిబ్బంది తో వెళ్లి మండలం లోని కట్లమ్మపాలెం పొలాలలో కొంత మంది వ్యక్తులు కోడి పందేలు ఆడుతుంటే ఎస్ ఐ మరిది నాయుడుసిబ్బందితో నలుగురు వక్తులను, మూడు కోళ్ళను, రూ15,150/- ల నగదును వారి వద్ద నుంచి స్వాదీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.



## 8గురు పేకాటరాయళ్ళుఅరెస్టు

ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,ఎస్ఐ కు రాబడిన సమాచారం మేరకు, ఎస్ ఐ సిబ్బంది తో వెళ్లి మండలం లోని చాగల్లు గ్రామ శివార్లలో8 మంది వ్యక్తులు కోడి పందేలు ఆడుతుంటే ఎస్ఐ సుబ్బారావుసిబ్బందితో నలుగురు వక్తులను, 6 కోళ్ళను, రూ23,,400/- ల నగదును వారి వద్ద నుంచి స్వాదీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన... షేక్ హాజీ గౌస్ (పాముురు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి)



పామూరు, జనవరి 14, క్రైం కౌంటర్ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు , నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పామూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## పలుచోట్ల పేకాట రాయుళ్ళుఅరెస్టు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, రూరల్ స్టేషన్ పరిధిలో మూడు చోట్ల జూదం ఆడుతున్న వారిని వారిపై మూడు కేసులను నమోదు చేశారు .కొండముడుసుపాలెం గ్రామం లో 5 మంది పేకాట ఆడే వారిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి రూ.7,340/- నగదు, .అనంతసాగరం గ్రామ శివారులలో 8 మంది పేకాట ఆడే వారిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి రూ.24,450/- నగదు,మోపాడు గ్రామ శివారులలో 17 మంది జూదం ఆడే వారిని అదుపులోకి తీసుకొని, వారివద్ద నుండి రూ.19,920/- నగదును స్వాధీనం చేసుకుని మొత్తం 30 మందినీ అదుపులోకి తీసుకొని రూ.51,710/- నగదును సీజ్ చేశామని రూరల్ ఎస్ఐ మహేందర్ నాయక్ తెలిపారు.

# కూచిపూడి నాట్య గురువు కే లక్ష్మికి పురస్కారం

ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,యల్ సి ఈ ఎస్ కళానిలయం ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన పురస్కార వేడుకలలో సెక్రెటరీ డా. కొలకలూరు రవిబాబు సంస్థ గౌరవ అతి ధి షేక్ సిద్ధాంబి కనిగిరి విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం నాట్య గురువుకె. లక్ష్మిని ఘనంగా సన్మానించారు రఘు ప్రదీప్ ఆదినారాయణ , డాక్టర్ మద్దాలి మాధవరావు మధుర శ్రీ.. జానకిరామ్ అనంతపురం కు చెందిన అనంతగిరి తదితరులు ఉన్నారు చిన్నారులకు కూచిపూడి నాట్యాన్ని నేర్పుతూ వారిలో ఉండే సృజనాత్మకతను వెలికి తీసేందుకు నాట్య గురువు లక్ష్మి కృషి చేస్తున్నారు నాట్యంతో పాటు చిన్నారులకు శ్లోకాలు ,వాటి భావాలను తెలియజేస్తూ బాల్యం నుండి వారిలో ఉండే సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయడం జరుగుతుంది ఎల్ సి ఈ ఎస్ కళానిధి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పేద ప్రాంతాల నుండి చిన్నారులు నాచుగురువులు పాల్గొన్నారు ప్రతి ఒక్కరు తమ పిల్లలను కూచిపూడి నాట్యం నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు బాల్యం నుండే చిన్నారులకు కూచిపూడి నాట్యాన్ని నేర్పితే భవిష్యత్తుల వారు మరింత ఉన్నత స్థాయికి తమ స్వయంగా పడే అవకాశాన్ని కల్పించుకోగలరని అన్నారు సంస్కృతి సంప్రదాయాలు కూచిపూడి నాట్యం నేర్చుకోవడం ద్వారా పెరుగుతాయని అన్నారు చిన్నారుల్లో ఉండే సృజనాత్మకతను వెలిగితేస్తున్న నాట్య గురువు కే లక్ష్మి అభినందనీయురాలని కొనియాడారు.



కూచిపూడి నాట్య గురువు కే లక్ష్మి కి సన్మానం

## రైలు ప్రయాణికులకు వాల్తేరు డివిజన్ గుడ్ న్యూస్.. రైళ్లలో ఇకపై నాణ్యమైన టీ, కాఫీ





క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 14 రైలు ప్రయాణంలో ప్రయాణికులు ఎదుర్కొనే ప్రధాన సమస్యల్లో ఒకటి నాణ్యమైన ఆహారం, పానీయాలు. ముఖ్యంగా ప్యాంట్రీ కార్లలో ఇచ్చే టీ, కాఫీ రుచిపై తరచూ ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తుంటాయి. అయితే సమస్యకు పరిష్కారం చూపుతూ వాల్తేరు రైల్వే డివిజన్ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు నాణ్యమైన, రుచికరమైన కాఫీ, టీలను అందించేందుకు అధునాతన వెండింగ్ యూనిట్లను అందుబాటులోకి తెచ్చింది. వాల్తేరు డివిజన్ డీఆర్ఎం లలిత్ బోహ్రా బుధవారం వీటిని ప్రారంభించారు. విశాఖపట్నం నుంచి న్యూఢిల్లీ వెళ్లే ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సేవలను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.


3లో

## క్రీడలు మానసిక ఉల్లాసానికి, దోహదపడతాయి- - ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహభావన కి దోహదపడతాయని ప్రభుత్వ విప్, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. బుధవారం కందుకూరు పట్టణంలోని స్కందపురి క్రికెట్ టోర్నమెంట్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్లో ముఖ్యఅతిథిగా డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. కంచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన తండ్రి గారైన కీర్తిశేషులు డాక్టర్ కంచర్ల రామయ్య పేరు మీద క్రికెట్లో గెలిచిన మొదటి టీముకు 30 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నారని కొనియాడారు. తాను కందుకూరు వాడిని కనుక కందుకూరు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. క్రీడాకారుల కోసం క్రీడా మంత్రితో, శాప్ చైర్మన్ తో మాట్లాడి కందుకూరు పట్టణంలో మినీ స్టేడియానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టిన టిడిపి అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, విద్య మౌలిక డైరెక్టర్ పోకూరి రాంబాబు, టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, డాక్టర్ నిరంజన్ రెడ్డి, దారం మాల్యాద్రి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి టీవీఎస్‌ను సందర్శించిన ప్రభుత్వ విప్ డా. కంచర్ల శ్రీకాంత్




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలో ఇటీవల ప్రారంభమైన శ్రీ వారాహి టీవీఎస్ షోరూమ్ ను నేడు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు సందర్శించారు. ప్రారంభోత్సవ సమయంలో బిజీ కార్యక్రమాల వల్ల రాలేకపోయానని సందర్భంగా నిర్వాహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా షోరూంలో ప్రదర్శనలో ఉన్న
టీవీఎస్ ద్విచక్ర వాహనాల వివిధ మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు. వాహనాల మైలేజ్, సాంకేతిక ప్రత్యేకతలు, భద్రతా ప్రమాణాలు, ఫైనాన్స్ మరియు సర్వీస్ సదుపాయాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. యువత, రైతులు, మధ్యతరగతి కుటుంబాలకు టీవీఎస్ వాహనాలు ఎంతగా ఉపయోగపడతాయనే అంశంపై ఆయన ప్రత్యేకంగా ఆసక్తి వ్యక్తం చేశారు. నాణ్యత, నమ్మకం, తక్కువ నిర్వహణ ఖర్చుతో కూడిన టీవీఎస్ వాహనాలు ప్రజలకు మేలు చేస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

కస్టమర్‌కు వాహనం అందజేత

షోరూం సందర్శనలో భాగంగా ఒక టీవీఎస్ వాహనాన్ని కస్టమర్‌కు ఎమ్మెల్సీ శ్రీకాంత్ స్వయంగా అందజేయడం జరిగింది. ఈ దృశ్యం అక్కడ ఉన్న కస్టమర్లు, సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపింది. కస్టమర్ కూడా ఈ అరుదైన అవకాశంపై తమ ఆనందం వ్యక్తం చేశారు. నిర్వాహకుల ఘన సన్మానం ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ షోరూంకు విచ్చేసి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రోత్సాహం అందించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాంత్ రాక షోరూం యాజమాన్యానికి మాత్రమే కాక సిబ్బందికి కూడా మరింత బాధ్యత, సేవాభావాన్ని పెంచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కందుకూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు నమ్మకమైన టీవీఎస్ సేవలను ఇంకా మెరుగ్గా అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య అభివృద్ధి మండలి డైరెక్టర్ పోకూరి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మురారిశెట్టి శ్రీకాంత్, తానికొండ ప్రవీణ్ కుమార్, షోరూం సిబ్బంది, కస్టమర్లు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల విజేతలకు బహుమతుల అందజేత ఇంటూరి సందీప్



**ఉలవపాడు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**ఉలవపాడులోని బృందావనం లేఔట్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు బుధవారం జరిగాయి. ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు సందీప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను తిలకించారు. పోటీల్లో మొత్తం 32 టీమ్ లు పాల్గొనగా.... చినగంజాం బికేస్ స్పోర్ట్స్ క్లబ్ విజేతగా నిలిచింది. బృందావనం లేఅవుట్ కమిటీ టీమ్, నెల్లూరు అకాడమీ టీమ్, కరేడు టెంకాయచెట్లపాలెం టీమ్ లు తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఈ నాలుగు టీం లకు ఇంటూరి సందీప్ నగదు బహుమతులు అందించారు. చినగంజాం టీం కు దాత భోగినేని చెంచురామానాయుడు ప్రకటించిన 25,116 రూపాయలను సందీప్ చేతుల మీదుగా అంద జేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన... కోటపాటి జనార్ధన్ రావు (టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)



**పామూరు, జనవరి 14, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు , నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన... పిన్నిక రత్తయ్య, చేనికల శ్రీనివాస్ యాదవ్





**పామూరు, జనవరి 14, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు , నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు వైసిపి జిల్లా కార్యవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పిన్నిక రత్తయ్య, మాజీ సింగల్ విండో డైరెక్టర్, పామూరు మండల వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు చేనికల శ్రీనివాస్ యాదవ్ లు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.



## పేదలకు ఆహారం బట్టలు పంపిణీ

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**భోగి పండుగ సందర్భంగా కందుకూరు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పేదలకు దుప్పట్లు, పంచలు, చీరలు పంపిణీ తో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వయంగా పేదలకు ఆహారం వడ్డించి, వారికి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు, విద్యా మౌలిక వసతుల డైరెక్టర్ పోకూరి రాంబాబు, డా" చక్కా వెంకట కేశవరావు, శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, నల్లబోతుల మురళి, కాటా చెంచు రామయ్య, దాసరి శ్రీనివాసులు,మాదాల వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, మందలపు కృష్ణ,న్యాయవాది బుచ్చయ్య గుప్త తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన... తీరివీధి జనార్ధన్ రావు (రియల్టర్ పామూరు)



**పామూరు, జనవరి 14, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు , నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, మా కస్టమర్లకు శ్రీ హనుమాన్ స్టోన్ క్రషర్, రియల్టర్ తీరివీధి జనార్ధన్ రావు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, భోగిమంటలతో ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని, సరదాల సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలని కమ్మని కనుముతో ప్రతి కుటుంబము సంతోషభరితంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## వాహనాల తనిఖీ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ప్రకాశం జిల్లా ఎస్పి ఆదేశాలతో జాతీయ రహదారి 167బి పై, అలా వారి కళ్యాణ మండపం జంక్షన్ వద్ద. పోలీస్ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది ఉమ్మడిగా వాహనాలను బుధవారంతనిఖీ చేశారు. వాహనాల తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వారిపై జరిమాన విధించారు. రోడ్ ప్రమాదాల నివారణ లో భాగంగా ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలను సరైన రీతిలో నిర్వహించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం గురించి సీఐ అన్వర్ బాషా వివరించారు. జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐలు మహేంద్ర, .రాము, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.


## ఏపీలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్లు విడుదల చేసిన కేంద్రం

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 14** ఏపీలోని ఎన్డీయే ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆరోగ్య రంగానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఆఖరి విడతగా రూ. 567 కోట్ల గ్రాంటును కేంద్రం విడుదల చేసింది. ఈ విషయాన్ని ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గత 19 నెలల కాలంలో 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 48 శాతం మేర నిధులను వినియోగించడం జరిగిందని తెలిపారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో నిధుల వినియోగం పెరగడం పట్ల కేంద్ర ప్రభుత్వం సంతృప్తిని వ్యక్తం చేసిందని చెప్పారు. ఇది, ఏపీ ప్రభుత్వానికి కేంద్రం గుర్తింపును ఇచ్చినట్టేనని వ్యాఖ్యానించారు.రాష్ట్ర ఆరోగ్య రంగం మరింత బలోపేతం కావడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన మిగుల నిధుల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో వెంటనే చర్చలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి అన్ని రకాలుగా, పూర్తి స్థాయిలో ఆర్థిక సాయాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల బలోపేతం, ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన



వైద్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా పొందిన మూడవ రాష్ట్రంగా ఏపీ అవతరించిందని చెప్పారు.

## చంద్రబాబు పరామర్శ.. కొణిజేటి రోశయ్య కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 14** దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి శివలక్ష్మి (86) మృతి చెందారు. ఈ సందర్భంగా కొణిజేటి రోశయ్య కుటుంబ సభ్యులను సీఎం చంద్రబాబు నాయుడు ఫోన్లో పరామర్శించారు.బుధవారం హైదరాబాద్‌లోని రోశయ్య కుమారుడు శివకు సీఎం చంద్రబాబు ఫోన్ చేసి, కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. రోశయ్య కుటుంబంతో ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.శివలక్ష్మి సోమవారం (12-01-2026) హైదరాబాద్ అమీర్‌పేటలోని నివాసంలో మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం, దేవరయాంజాల్ పరిధిలోని రోశయ్య ఫామ్‌హౌస్‌లో నిర్వహించబడ్డాయి. రోశయ్య దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. శివలక్ష్మి వేమూరు (గుంటూరు జిల్లా)?నిది. కొణిజేటి రోశయ్య ఆమెను వివాహం చేసుకున్నారు.శివలక్ష్మి రాజకీయంగా ఎదుగుదలలో ప్రతీ అడుగడుగునా రోశయ్యకు మద్దతుగా నిలిచారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే, పార్టీలు ఏ పార్టీకు సంబంధించకపోయినా, పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు రోశయ్య నివాసానికి తరలి వచ్చారు.కొణిజేటి రోశయ్య సుదీర్ఘ రాజకీయ జీవిత చరిత్ర కలిగిన నాయకుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారు. ముఖ్యమంత్రి మరియు తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా తన సేవలు అందించారు. రోశయ్య 2021, డిసెంబర్ 4వ తేదీన మరణించారు.

## సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఉద్యోగులకు డీఎ, డీఏ ఎరియర్స్

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 14** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక అందించింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసింది. బుధవారం రోజున ఉద్యోగులకు వాటిని చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలలో నగదు జమవుతోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవ్స్‌తో పాటుగా డీఏ ఎరియర్స్ కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయంతో కుటుంబంతో కలిసి సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకుంటామన్నారు.మరోవైపు పోలీసుల సరెండర్ లీవ్స్ ఎన్‌క్యాష్‌మెంట్ కోసం ఉద్యోగులు గతంలో సీఎం చంద్రబాబును కోరారు. ఈ వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఇచ్చిన హామీ ప్రకారం తాజాగా నిధులు విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం. మరోవైపు సంక్రాంతి పండుగకు ఉద్యోగులకు డీఏతో పాటుగా డీఏ ఎరియర్లు, పోలీసుల సరెండర్ లీవ్స్, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు జమ చేస్తామని ఏపీ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది.ఆ మేరకు ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. మొత్తం రూ.2,653 కోట్ల నిధులు ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో డీఏ, డీఆర్ ఎరియర్స్ కోసం రూ.1,100 కోట్లు, పోలీసుల సరెండర్ లీవ్స్ కోసం రూ.110 కోట్లు కేటాయించారు. అలాగే ఈఏపీ,సాస్కి, నాబార్డ్, సీఆర్ఐఎఫ్ పనులకు గానూ కాంట్రాక్టర్లకు రూ.1,243 కోట్లను మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో మొత్తం 5.7 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతోంది.మరోవైపు డీఏ, డీఆర్ఏ ఎరియర్స్ చెల్లింపులలో భాగంగా ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి, పోలీసుల ఖాతాల్లో 70 వేల నుంచి 80 వేల రూపాయలవరకు నగదు జమ అవుతుంది. సంక్రాంతి పండుగ సమయంలో బకాయిలు విడుదల కావటంతో ఉద్యోగులతో పాటుగా విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఉద్యోగ సంఘాలు కృతజ్ఞతలు తెలియజేశాయి



## సంక్రాంతి కానుక,,,,ఏపీకి కేంద్రం రూ.567 కోట్లు విడుదల

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 14** సంక్రాంతి పండుగ వేళ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు శుభవార్త చెప్పింది. కేంద్రం నుంచి రూ. 567 కోట్ల గ్రాంటు విడుదలైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగానికి కేంద్రం రూ. 567.40 కోట్లు విడుదల చేసిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగానికి మొత్తం రూ. 2,600 కోట్లు ఇవ్వాలని సిఫార్సు చేసిందని మంత్రి తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సోమవారం ఐదవ మరియు చివరి విడతగా రూ. 567.40 కోట్లు విడుదల చేసిందని, దీంతో రాష్ట్రానికి మంజూరైన మొత్తం నిధులు చేరాయని వివరించారు. గతంలో తమిళనాడు, త్రిపుర వంటి కొన్ని రాష్ట్రాలు మాత్రమే తమ ఆరోగ్య రంగ గ్రాంట్లను సకాలంలో పూర్తిగా అందుకున్నాయని, ఇప్పుడు ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్ చేరడం ఒక గొప్ప విజయమని ఆయన అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఇప్పటివరకు రూ. 2,033 కోట్లు విడుదలయ్యాయని, అందులో గత 19 నెలల ఎన్డీఏ పాలనలో రూ. 1,896 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. దీనికి సంబంధించిన వినియోగ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపి, మిగిలిన మొత్తాన్ని విడుదల చేయాలని కోరింది. ఆ వివరాలను పరిశీలించిన కేంద్రం, చివరి విడతగా రూ. 567.40 కోట్లను విడుదల చేసి మొత్తం కేటాయింపులను పూర్తి చేసిందని తెలిపారు. ఈ నిధులు సకాలంలో విడుదల కావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ.. ఈ నిధులు రాష్ట్ర ఆరోగ్య మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా పొందిన ఘనత సాధించిందని మంత్రి తెలిపారు. ఈ నిధులను ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణానికి ఉపయోగించనున్నట్లు వెల్లడించారు. అలాగే రోగ నిర్ధారణ




సేవలను మెరుగుపరచడానికి, బ్లాక్ స్థాయిలో ప్రజారోగ్య ప్రయోగశాలలను ఏర్పాటు చేయడానికి ఈ నిధులు వెచ్చిస్తామని ప్రకటించారు.

ఆరోగ్య శాఖ ప్రస్తుతం 1,467 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలు, 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు చేపట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గతంలో ఆలస్యమైన నిర్మాణ పనులు ఇప్పుడు వేగవంతం అయ్యాయని, కేంద్రం ఆమోదించిన అవసరాలకు అనుగుణంగా ఈ నిధులను ఉపయోగిస్తామని వివరించారు.

ఈ నిధులు రాష్ట్రంలో ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కొత్త ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, ఉన్నవాటిని ఆధునీకరించడం వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీలో ఆ స్టేడియానికి కేంద్రం నిధులు.. ఆ ప్రాంతానికి మహర్దశ



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 14** ఏపీలో క్రీడారంగాన్ని ప్రోత్సాహించడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. అందులో భాగంగా ఖేలో ఇండియా పథకం కింద ఏపీలో క్రీడారంగానికి చెందిన వివిధ పనులకు నిధులు మంజూరు చేసింది. ఆ క్రమంలోనే గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధికి కేంద్రం ఖేలో ఇండియా పథకం కింద నిధులు విడుదల చేసింది. దీంతో సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధికి అడుగులు పడనున్నాయి. బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం కేంద్రం సూత్రప్రాయ అంగీకారం తెలిపింది. చాలాకాలంగా స్టేడియం అభివృద్ధికి నోచుకోలేదు. తాజాగా కేంద్రం తీసుకుంటున్న చర్యలతో గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియం పునర్వైభవం దిశగా అడుగులు పడుతున్నాయి..

మరోవైపు రాష్ట్రంలో క్రీడారంగం మౌలిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి రూ.170 కోట్లతో రాష్ట్రం ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రతిపాదనలలో భాగంగా ఖేలో ఇండియా పథకం కింద గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో అధునాతన సౌకర్యాలతో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 14 కోట్లు మంజూరు చేసింది. ఈ మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్నారు. అలాగే స్టేడియం అభివృద్ధికి దశలవారీగా నిధుల విడుదలకు కేంద్రం అంగీకరించినట్లు తెలిసింది.

ఈ పనులు అన్నీ పూర్తి అయితే.. బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ప్రపంచస్థాయి శిక్షణ, పోటీ వసతులు అందుబాటులోకి వస్తాయి. యువ ప్రతిభను పెంపొందిస్తుంది, ఈ ప్రాంతంలోని అథ్లెట్లకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే.. మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ అథ్లెట్లు ఉన్నత స్థాయిలలో పోటీ పడటానికి అవకాశాలను సృష్టిస్తుందని , క్రీడలలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం చరిత్రాత్మక స్టేడియాన్ని నిర్లక్ష్యం చేసిందన్న ఎమ్మెల్యే.. స్టేడియాన్ని తాము పునరుద్ధరించబోతున్నట్లు తెలిపారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు ఫలించి నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ఖేలో ఇండియా పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా సవరించిన ప్రతిపాదన సమర్పించిన తర్వాత కేంద్రం త్వరితగతిన అనుమతి ఇస్తుందని అధికారులు సైతం వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ సైతం పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని.. షెడ్యూల్ ప్రకారం పూర్తి అవుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. పునరుద్ధరణతో బ్రహ్మానందరెడ్డి స్టేడియం.. కొత్త అధ్యాయంలోకి ప్రవేశిస్తుందని వెల్లడించింది.

## ఏపీకి మరిన్ని వందే భారత్ రైళ్లు.... కేంద్రం వద్ద ప్రతిపాదన

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 14** ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతోంది. విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ముందుకువస్తున్నాయి. దీంతో విశాఖ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అయితే విశాఖపట్నం ఎయిర్‌పోర్టు త్వరలోనే మారనుంది. విశాఖ ఎయిర్‌పోర్టు మరికొన్ని నెలల్లో భోగాపురానికి మారనుంది. భోగాపురంలో ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం పూర్తి కావొచ్చిన సంగతి తెలిసిందే. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంజర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్నారు. ఇటీవలే ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మే లేదా జూన్ నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమానాల రాకపోకలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడపాలని కేంద్రానికి ఏపీ బీజేపీ ఎమ్మెల్యే లేఖ రాశారు.

జూన్ లేదా జూలై నెలల్లో విశాఖపట్నం విమానాశ్రయం భోగాపురానికి మారుతుందని.. ఈ నేపథ్యంలో విశాఖనుంచి అదనంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రవేశపెట్టాలని విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు విష్ణుకుమార్ రాజు లేఖ రాశారు. విశాఖ నుంచి హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు వెళ్లేందుకు మరిన్ని వందే భారత్ రైళ్లు అవసరమని విష్ణుకుమార్ రాజు అన్నారు. విశాఖ-విజయవాడ సెక్టార్‌లో పెరిగే రైళ్ల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిని విష్ణుకుమార్ రాజు కోరారు. మరోవైపు విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్, దుర్గ్, విజయవాడ, తిరుపతి వంటి ప్రాంతాలకు వందేభారత్ రైళ్లు అందుబాటులో ఉన్న సంగతి



తెలిసిందే. మరోవైపు భోగాపురం ఎయిర్‌పోర్టు గురించి విష్ణుకుమార్ రాజు ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నం నుంచి భోగాపురం విమానాశ్రయానికి వెళ్లడం కంటే వందేభారత్ రైలులో విజయవాడ వెళ్లిపోవడమే సులభమంటూ విష్ణుకుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు ఇటీవల సంచలనం రేపాయి. ఎంపీ భరత్ ఇందుకోసం చొరవ తీసుకోవాలని.. రెండు వందేభారత్ రైళ్లను అదనంగా ఏర్పాటు చేయించాలంటూ సెటైర్లు వేశారు. అలాగే అంతర్గత రహదారులు పూర్తి కాకుండా భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభమయితే.. ప్రయాణికులకు ఇబ్బందులంటూ విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు. అలాగే విశాఖ ఎయిర్?పోర్టు మూసివేతకు కూడా తాను వ్యతిరేకమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## రైలు ప్రయాణికులకు వాల్తేరు డివిజన్ గుడ్ న్యూస్.. రైళ్లలో ఇకపై నాణ్యమైన టీ, కాఫీ

మరోవైపు సాధారణంగా రైళ్లలో ప్యాంట్రీ కార్ సిబ్బంది టీ, కాఫీలను తయారు చేసి అందిస్తుంటారు. అయితే వెండింగ్ మెషీన్ల ద్వారా వీటిని అందించాలనే ఉద్దేశంతో వాల్తేరు డివిజన్ ఈ నిర్ణయం తీసుకుంది. వెండింగ్ మెషీన్ల వాడకం వల్ల చక్కెర, పాలు, టీ,కాఫీ పొడి సరైన నిష్పత్తిలో కలిసి, మంచి రుచిని అందిస్తాయని అధికారులు చెప్తు?న్నారు. వెండింగ్ మెషీన్ల నుంచి తీసిన పానీయాలను ప్రయాణికులకు చేరవేసేందుకు 5 లీటర్ల సామర్థ్యం గల ఇన్సులేటెడ్ క్యాన్లను ఉపయోగిస్తున్నారు. దీనివల్ల చలికాలంలో, అలాగే రాత్రి సమయాల్లో కూడా టీ, కాఫీ వేడి తగ్గకుండా ఉంటాయని అధికారులు చెప్తున్నారు. టీ, కాఫీ తయారీలో, పంపిణీలో పరిశుభ్రత పాటించేలా రైల్వే అధికారులు ప్రత్యేక నిబంధనలను విధించారు. మరోవైపు ఈ కొత్త సర్వీసు పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సుదూర ప్రయాణం చేసే వారికి ఇది గొప్ప ఊరట కలిగిస్తోంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, వాల్తేరు డివిజన్ పరిధిలోని ఇతర ముఖ్యమైన రైళ్లలో కూడా ఈ వెండింగ్ మెషీన్లను ఏర్పాటు చేసే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం. వాల్తేరు డివిజన్ అధికారుల నిర్ణయంతో రైలు ప్రయాణికులకు నాణ్యమైన టీ, కాఫీలు అందనున్నాయి. మరోవైపు రైలు ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు, మెరుగైన సౌకర్యాల కల్పనకు రైల్వేశాఖ ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూ ఉంటుంది. అందులో భాగంగానే ఈ కాఫీ, టీ వెండింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారు.

# సినిమా



## బాబోయ్.. ఆ హీరోతో సినిమాలు చేయడం చాలా కష్టం..

తెలుగు సినీప్రియులకు హీరోయిన్ ప్రేమ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఒకప్పుడు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. మొదట్లో నటనా రంగంపై పెద్దగా ఆసక్తి లేకపోయినా, తల్లి ప్రోత్సాహంతో రంగ ప్రవేశం చేసిన ఆమె.. అద్భుతమైన నటనతో కట్టిపడేశారు. తక్కువ సమయంలోనే అడియన్స్ హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ప్రస్తుతం ప్రేమ సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. కొన్ని సినిమాల తర్వాత "ఓం" సినిమా విజయంతో కెరీర్‌లో కీలక మలుపు వచ్చిందని అన్నారు ప్రేమ. అలాగే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నానని, తన కుటుంబంలో ఎవరూ కళాకారులు లేకపోవడంతో చాలా కష్టపడాల్సి వచ్చిందని ప్రేమ తెలిపారు. ముఖ్యంగా దర్శకుడు ఉపేంద్రతో పనిచేయడం ఒక పెద్ద సవాలని అనేక మంది నటులు భావించేవారని, ఆ అనుభవం తనను మరింత బలంగా మార్చిందని ఆమె వెల్లడించారు.ఉపేంద్రతో కలిసి పనిచేయడం అనేక మంది నటులకు కష్టతరమైన అనుభవం అని ప్రేమ వెల్లడించారు. "ఉపేంద్ర" సినిమాలో దామిని, రవీనా టాండన్, తాను కలిసి నటించామని, తమ పాత్రలు ఎంతో సవాలుతో కూడుకున్నవని అన్నారు. ఉపేంద్ర సహజత్వానికి అధిక ప్రాధాన్యతనిస్తారని, సన్నివేశాలను ఎంతో రియలిస్టిక్‌గా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తారని చెప్పారు. కొన్ని సన్నివేశాల్లో ఆయన డిమాండ్ చేసిన సహజత్వం తనకు శాడిస్టిక్ అనిపించిందని, గ్లాస్ పీస్‌లు, నిప్పు మధ్య షూటింగ్ చేయాల్సి వచ్చిందని ప్రేమ వివరించారు. సినిమా బాగా రావడానికి ఉపేంద్ర ఎంతగా ఇన్వాల్వ్ అవుతారో, షూటింగ్ సమయంలోనే ఎడిటింగ్ గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉంటారని ఆమె ప్రశంసించారు.ఉపేంద్రతో చేసిన సినిమాలోని ఒక సన్నివేశాన్ని ప్రేమ గుర్తు చేసుకున్నారు. ఇంట్లోంచి లాక్కెళ్లి పడేసే సీన్‌లో, అది నిజంగా జరిగిందేనని, ఆ సమయంలో తన ప్రాణం పోతుందేమోనని భయపడ్డానని చెప్పారు. కానీ కెమెరా ఆన్ అయినప్పుడు, ప్రేక్షకులు చూస్తున్నారనే భావనతో ధైర్యంగా ఆ సన్నివేశాన్ని పూర్తి చేశానని అన్నారు. ఉపేంద్రతో పనిచేసిన అనుభవం తనను చాలా బలంగా మార్చిందని, ఆ స్కూల్ తనకెంతో నేర్పిందని ప్రేమ తెలిపారు. ఆ తర్వాత మోహన్ బాబు, సురేష్ కృష్ణ వంటి పెద్ద నటులు, దర్శకులతో కలిసి "రాయలసీమ రామన్న చౌదరి" వంటి చిత్రాల్లో పనిచేయడానికి ఉపేంద్రతో చేసిన అనుభవమే ధైర్యాన్ని ఇచ్చిందని ప్రేమ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెట్‌కి సమయానికి రావడంలో ఉన్న క్రమశిక్షణ ఇప్పుడు లేదని ప్రస్తుత పరిస్థితిపై ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.





## గ్రీన్ టీ ఏ సమయంలో తాగాలి..?

గ్రీన్ టీ ఆరోగ్యానికి అనే విధాలుగా మేలు చేస్తుందని మనందరికీ తెలిసిందే. ఇందులో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. గ్రీన్ టీలో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అది లోపలి నుంచి తాజాదనాన్ని కలిగిస్తుంది. గ్రీన్ టీ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. ప్రజలు గ్రీన్ టీని ఖాళీ కడుపుతో తాగుతారు. అయితే గ్రీన్ టీని ఖాళీ కడుపుతో తాగకూడదు. ఇది చేస్తే గ్రీన్ టీ ఆమ్లతను కలిగిస్తుంది. గ్రీన్ టీ భోజనం చేసిన రెండు గంటల తర్వాత తాగాలి. ఆ బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. గ్రీన్ టీలోని కెఫిన్, కాటెచిన్స్ కలయిక జీవక్రియను పెంచడానికి, కొవ్వును తగ్గించడానికి సహాయపడుతుంది.

కొంతమంది బరువు తగ్గడానికి గ్రీన్ టీ తాగుతారు. గ్రీన్ టీ తాగడం వల్ల శరీర ఆకృతిని కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీ భోజనం తర్వాత అనువైనదని చెబుతున్నారు. ఎందుకంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. సాయంత్రం 6 గంటల తర్వాత గ్రీన్ టీ తాగడం మానుకోండి. ఎందుకంటే కెఫిన్ మీ నిద్రకు భంగం కలిగిస్తుంది.

గ్రీన్ టీలో టానిన్లు, పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి ఖాళీ కడుపుతో తీసుకుంటే కడుపులో ఆమ్ల ఉత్పత్తిని పెంచుతాయి. ఎసిడిటీ, గుండెల్లో మంట, అజీర్ణం లేదా వికారం వంటి సమస్యలను కలిగిస్తాయి. ఈ పద్ధతి అనుసరించే వారిలో కడుపు సహజ జీర్ణక్రియ దెబ్బతింటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, గ్రీన్ టీ తాగడానికి ఉత్తమ సమయాలు రెండే. భోజనం లేదా తేలికపాటి అల్పాహారం తర్వాత మాత్రమే ఈ పానీయం తీసుకోవాలి.

గ్రీన్ టీని ఎల్లప్పుడూ భోజనం తర్వాత తీసుకోవాలి. గ్రీన్ టీలో కెఫిన్ ఉంటుంది,. ఇది గ్యాస్ట్రిక్ రసాలను పలుచన చేయడం ద్వారా కడుపుకు హాని కలిగిస్తుంది. ఎక్కువగా గ్రీన్ టీ తాగడం వల్ల తలతిరగడం, వాంతులు కూడా వస్తాయి. . గ్రీన్ టీ జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. కడుపు సమస్యల త్వరగా నివారించి ఉపశమనం పొందేందుకు సహాయపడుతుంది. సాయంత్రం వేళల్లో శరీరంలో శక్తి తక్కువగా ఉన్నట్లు అనిపిస్తే గ్రీన్ టీ తాగితే తక్షణమే ఎనర్జిటిక్ గా మారతాయి.



## ఈ టైంలో పండ్ల జ్యూస్ తాగారంటే..

ఆరోగ్యంగా ఉండటానికి ఆహారంలో పండ్లను చేర్చుకోవడం మంచిదన్న సంగతి అందరికీ తెలిసిందే. చాలా మంది పండ్లు తినడానికి బదులుగా పండ్ల రసం తాగడానికి ఇష్టపడతారు. అయితే వేళాపళా లేకుండా ఎప్పుడుపడితే అప్పుడు పండ్ల జ్యూస్‌లు తాగడం వల్ల ప్రయోజనకరంగా ఉండటానికి బదులుగా ఆరోగ్యానికి హాని తలపెడతాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం జ్యూస్ తాగడానికి ఒక నిర్దిష్ట సమయం ఉంది. ముఖ్యంగా ఉదయం పండ్ల రసం తాగడానికి ఉత్తమ సమయంగా పరిగణించబడుతుంది. రాత్రి నిద్ర తర్వాత, శరీరానికి శక్తి అవసరం. దీనిని తాజా పండ్ల రసం నుంచి వెంటనే పొందవచ్చు.

ఉదయం ఖాళీ కడుపుతో లేదా అల్పాహారంతో జ్యూస్ తాగడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. వ్యాయామం లేదా వ్యాయామం చేసిన అరగంట తర్వాత జ్యూస్ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది వ్యాయామం సమయంలో ఖర్చు చేసిన శక్తిని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఉదయం జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. అయితే రాత్రి పడుకునే ముందు పండ్ల రసం ఎప్పుడూ తాగకూడదు. ఇందులో సహజ చక్కెర (ఫ్రక్టోజ్) ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది. నిద్రకు అంతరాయం కలిగిస్తుంది.

రాత్రిపూట జీర్ణవ్యవస్థ మందగిస్తుంది. భోజనంతో పాటు జ్యూస్ తాగడం మానుకోవాలి. ఎందుకంటే ఇది జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. గ్యాస్ లేదా అజీర్ణానికి కారణమవుతుంది. అదే సమయంలో జ్యూస్‌లో చక్కెర జోడించకుండా ఉండండి. ప్యాక్ చేసిన జ్యూస్‌ల కంటే తాజాగా తయారుచేసిన ఇంట్లో తయారుచేసిన జ్యూస్‌లను తాగడం మంచిది. ఈ జ్యూస్‌లలో ఫైబర్ తక్కువగా ఉంటుంది కాబట్టి, వీలైతే పండ్లు తినడం ఇంకా మంచిది.

## రాహుల్ సెంచరీ వృథ.. రెండో వన్డేలో కివీస్‌దే విక్టరీ..

రాజ్ కోట్ లోని నిరంజన్ షా స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది. 285 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు కేవలం 3 వికెట్లు కోల్పోయి టార్గెట్ ఛేదించింది. దీంతో మూడు వన్డేల సిరీస్ లో ప్రస్తుతం ఇరు జట్లు సమానంగా నిలిచాయి. ఫలితం కోసం మూడో వన్డే కోసం ఆడాల్సిందే.

న్యూజిలాండ్ తరపున డారిల్ మిచెల్ సెంచరీ ఇన్నింగ్ తో ఆకట్టుకున్నాడు. డారిల్ మిచెల్ 96 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 87 పరుగుల వద్ద విల్ యంగ్ అవుట్ అయ్యాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో నితీష్ కుమార్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆరో ఓవర్లో హర్షిత్ రాణా డెవాన్ కాన్వేను అవుట్ చేయగా, 13వ ఓవర్లో ప్రసిద్ధ్ కృష్ణ హెన్రీ నికోల్స్‌ను అవుట్ చేశాడు.

కెఎల్ రాహుల్ సెంచరీ, శుభ్‌మన్ గిల్ అర్ధ సెంచరీ..

భారత ఆటగాడు కేఎల్ రాహుల్ 92 బంతుల్లో అజేయంగా 112 పరుగులు చేసి తన ఎనిమిదో వన్డే సెంచరీని నమోదు చేసుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 56, రోహిత్ శర్మ 24, విరాట్ కోహ్లీ 23 పరుగులు చేశారు. రవీంద్ర జడేజా 27 పరుగులతో కీలక పాత్ర పోషించాడు.

న్యూజిలాండ్ తరపున క్రిస్టియన్ క్లార్క్ మూడు వికెట్లు పడగొట్టగా, అరంగేట్ర ఆటగాళు జాడెన్ లెన్నాక్స్, జాక్ ఫాల్క్స్, కైల్ జామిసన్, కెప్టెన్ మైఖేల్ బ్రేస్‌వెల్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.

ఏకైక బ్యాట్స్‌మన్ గా కేఎల్ రాహుల్..

న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 5వ స్థానంలో సెంచరీ చేసిన తర్వాత, కేఎల్ రాహుల్ ఒక ముఖ్యమైన రికార్డును సృష్టించాడు. ప్రపంచంలో 1వ స్థానం నుంచి 6వ స్థానం వరకు ప్రతి బ్యాటింగ్ స్థానంలో సెంచరీలు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్ అతనే.

రెండు జట్ల ప్లేయింగ్-11..

భారత్: శుభమన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

న్యూజిలాండ్: మైఖేల్ బ్రేస్‌వెల్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, విల్ యంగ్, హెన్రీ నికోల్స్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, మిచ్ హే (వికెట్ కీపర్), జాక్ ఫాల్క్స్, కైల్ జామిసన్, క్రిస్టియన్ క్లార్క్, జేడెన్ లెన్నాక్స్.




## మొన్న విడాకులు.. నేడు బాలీవుడ్ నటితో టీమిండియా ప్లేయర్ డేటింగ్..?

భారత క్రికెట్ జట్టులో తనదైన శైలిలో లెగ్ స్పిన్‌తో మాయ చేసే యుజ్వేంద్ర చాహల్ ఆటతోనే కాకుండా, తన వ్యక్తిగత విషయాలతోనూ తరచూ వార్తల్లో నిలుస్తుంటాడు. తాజా సమాచారం ప్రకారం, చాహల్ బాలీవుడ్ హాట్ బాంబ్ దిశా పటానితో డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ వార్తలు విన్న అభిమానులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు.

పుకార్లకు కారణం ఏమిటి?

సాధారణంగా సెలబ్రిటీల మధ్య చిన్నపాటి సాన్నిహిత్యం కనిపించినా లేదా సోషల్ మీడియాలో ఒకరి పోస్టులకు మరొకరు స్పందించినా నెటిజన్లు రకరకాల ఊహాగానాలు మొదలుపెడతారు. చహల్, దిశాల విషయంలో కూడా సరిగ్గా ఇదే జరిగింది. ఇద్దరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం, కొన్ని పోస్టులకు వచ్చిన స్పందనలు ఈ పుకార్లకు ఆజ్యం పోశాయి.

అసలు నిజం ఏంటి?

అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలుస్తోంది. చహల్ తన భార్య ధనశ్రీ వర్మతో విడిపోయారనే వార్తలు గతంలో వచ్చినప్పటికీ, వాటిపై స్పష్టత లేదు. ఇక దిశా పటాని విషయానికి వస్తే, ఆమె పేరు ఇటీవల ఒక పంజాబీ సింగర్‌తో వినిపిస్తోంది. చహల్, దిశా మధ్య కేవలం స్నేహం లేదా పరిచయం ఉండొచ్చేమో కానీ, వారు డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు కేవలం కట్టుకథలేనని సన్నిహిత వర్గాల సమాచారం.

చహల్ ప్రస్తుత పరిస్థితి: ప్రస్తుతం చహల్ తన క్రికెట్ కెరీర్‌పై దృష్టి పెట్టారు. టీమిండియాలో తిరిగి స్థానం సంపాదించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటు దిశా పటాని కూడా తన తదుపరి సినిమాలతో బిజీగా ఉన్నారు. కాబట్టి, వైరల్ అవుతున్న ఈ వార్తలను నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టమవుతోంది.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com